**ఆర్.సి.నెం. ఏ/676/2020/ఎస్.ఆర్.డి.** **నోటిఫికేషన్ నెం ఏ/676/2020/ఎస్.ఆర్.డి, తేది. 24/03/2021**

**విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల ప్రకటన, గుంటూరు జిల్లా - 2020 -21**

వివిధ శాఖలలో విభిన్న ప్రతిభావంతుల బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకం గురించి గుంటూరు జిల్లాకు చెందిన అర్హులైన విభిన్న ప్రతిభావంతుల నుండి ఈ క్రింది తెలిపిన వివిధ కేటగిరిలకు రిజర్వు చేయబడిన 31 బ్యాక్ లాగ్ పోస్టులకై దరఖాస్తులు 09-04-2021 సాయంత్రం 5గం. లోపు ఆహ్వానించడమైనది. దరఖాస్తును ది. 25-03-2021 నుండి ది. 09-04-2021 సాయంత్రం 5 గం. లోపు దరఖాస్తు స్వీకరించబడును. దరఖాస్తు చేసే నాటికి అభ్యర్ధి కనీస వయస్సు తేది: 01-07-2020 నాటికి 18 నిండి ఉండాలి. అలాగే గరిష్ట వయస్సు (42+10) 52 సంవత్సరములు దాటి ఉండరాదు.

| క్రమ సంఖ్య | ఉద్యోగముల పేర్ల వివరములు | విద్యార్హత | రిజర్వు చేయబడిన కేటగిరి | | | |
|---|---|---|---|---|---|---|
| | | | అంధులు | బధిరులు | శారీరక విభిన్న ప్రతిభావంతులు | మొత్తము |
| అ) | **గ్రూప్ - 4 (డి.ఎస్.సి)** | | | | | |
| 1 | జూనియర్ అసిస్టెంట్స్ | ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత (మార్కుల జాబితా జతచేయవలెను) **కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము** | మహిళా -1 | -- | ఓపెన్ - 3 | **4** |
| 2 | టైపిస్టు | ఏదైనా డిగ్రీతో పాటు టైపు రైటింగ్ తెలుగు మరియు ఇంగ్లీషు యందు ఉత్తీర్ణత (డిగ్రీ మరియు తెలుగు, ఇంగ్లీష్ టైపు హైయ్యర్ మార్కుల జాబితాలు జతచేయవలెను) **కంప్యూటర్ ఆటోమేషన్ పరిజ్ఞానము** | మహిళా -2 | ఓపెన్ - 1 | -- | **3** |
| 3 | మ్యాట్రాన్ కం స్టోర్ కీపర్ | ఏదైనా డిగ్రీతో పాటు బి.ఇడి., యందు ఉత్తీర్ణత (డిగ్రీ మార్కుల జాబితాను జతచేయవలెను) | మహిళా -1 | -- | -- | **1** |
| **మొత్తం:** | | | **4** | **1** | **3** | **8** |

గ్రూప్-IV రిక్రూట్ మెంట్ విధానము: G.O.Ms.No.133, 135 GA(SER-B) Dept. తేదీ: 12.05.2014 ప్రకారం డిగ్రీలోని మార్కుల మెరిట్ ప్రకారం మరియు సర్వీస్ కమీషన్/ డి.యస్.సి చే నిర్వహించబడు ఆఫీసు ఆటోమేషన్ మరియు కంప్యూటర్ వినియోగము పై పరీక్ష నిర్వహించబడును. ఆయా పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ ప్రకారము జూనియర్ అసిస్టెంట్/ టైపిస్ట్ నియమకాలు జరుగుతాయి. G.O.Ms.No.74, GA(SER-A) Dept. తేదీ: 14.02.2007 ప్రకారము వివిధ వైకల్యాలతో వికలాంగులైన వారి కోసం గ్రూప్-IV సర్వీసులలో బ్యాక్ లాగ్ ఖాళీలను' భర్తీ చేయడానికి DSC చే అనుసరించబడే రిక్రూట్ మెంట్ ప్రక్రియ విధానంలో వ్రాత పరీక్షలు మరియు మౌఖిక ఇంటర్వ్యూలు రద్దు చేయబడినాయి.

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఆ) | టెక్నికల్ పోస్ట్ | | | | | |
| 1 | యం.పి.హెచ్.ఏ. | ఇంటర్మీడియట్ తో పాటు యం.పి.హెచ్.ఏ., ఉత్తీర్ణత (పారామెడికల్ బోర్డ్ ఏ.పి., నందు రిజిస్ట్రేషన్ చేసియుండవలెను) | పురుషులు -2 | -- | -- | **2** |
| 2 | టెక్నికల్ అసిస్టెంట్ | డిగ్రీ బి.యస్.సి.,లో ఫిజిక్స్/ బి.టెక్/బి.ఈ., నందు ఉత్తీర్ణత. (మార్కుల జాబితాను జతచేయవలెను) | మహిళా -1 | -- | -- | **1** |
| | **మొత్తం:** | | 3 | -- | -- | 3 |
| ఇ) | క్లాస్ - 4 (నాన్.డి.యస్.సి) పోస్ట్ | | | | | |
| 3 | ఆఫీసు సబార్డినేట్స్ | 7వ తరగతి ఉత్తీర్ణత (మార్కుల జాబితాను జతచేయవలెను) | మహిళా -5 | ఓపెన్ –6 | ఓపెన్ – 2 | **13** |
| 4 | మెసెంజర్ | 7వ తరగతి ఉత్తీర్ణత (మార్కుల జాబితాను జతచేయవలెను) | -- | ఓపెన్ –1 | -- | **1** |
| 5 | నైట్ వాచ్ మెన్ | 5వ తరగతి ఉత్తీర్ణత (మార్కుల జాబితాను జతచేయవలెను) | మహిళా -1 | -- | -- | **1** |
| 6 | వాచ్ మెన్ | 5వ తరగతి ఉత్తీర్ణత (మార్కుల జాబితాను జతచేయవలెను) | -- | ఓపెన్ -1 | -- | **1** |
| 7 | మలేరియా వర్కర్ | స్థానిక భాషల యందు చదువుట మరియు వ్రాయుట తెలిసి యుండవలెను | మహిళా -1 | -- | -- | **1** |
| 8 | గ్యాంగ్ మజ్దూర్ | స్థానిక భాషల యందు చదువుట మరియు వ్రాయుట తెలిసి యుండవలెను | -- | ఓపెన్ –1 | -- | **1** |
| 9 | డ్రైన్ క్లీనర్ | స్థానిక భాషల చదువుట యందు మరియు వ్రాయుట తెలిసి యుండవలెను | మహిళా -1 | -- | -- | **1** |
| 10 | పి.హెచ్.వర్కర్ | స్థానిక భాషల యందు చదువుట మరియు వ్రాయుట తెలిసి యుండవలెను | మహిళా -1 | -- | -- | **1** |
| **మొత్తం:** | | | **9** | **9** | **2** | **20** |

## సూచనలు:

1. ధరఖాస్తు చేసేనాటికి అభ్యర్థి వయస్సు 18సం. ముల పైబడి తేది. 01.07.2020 నాటికి 52(42+10) సంవత్సరములు నిండరాదు.
2. సదరం వైద్య ధ్రువీకరణ పత్రము జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీచేయబడి అంధులు, శారీరక (చలన) విభిన్న ప్రతిభావంతులు, అయితే కనీస వైకల్యం 40% మరియు బధిరులైతే (మూగ, చెవుడు) కనీస వైకల్యం 75% కలిగి ఉండాలి. ఎంపిక సమయంలో జిల్లా కమిటీ నిర్ణయము మేరకు అవసరమైన ధ్రువీకరణ పత్రము ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం స్టేట్ అప్పిలేట్ మెడికల్ బోర్డు, విశాఖపట్నం వారికి వైకల్య శాతంను ధృవీకరించుటకు పంపబడి, బోర్డు వారి నిర్ణయము మేరకు మాత్రమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు జారీచేయబడును.
3. దరఖాస్తుచేసుకొనుటకు నోటిఫికేషన్ ప్రచురించిన తేది నుండి 09-04-2021 సాయంత్రం 5 గం.ల లోపు https://eg.ap.gov.in/dwguntur వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్లో అప్లికేషన్ అప్లోడ్ చేయవలెను. దానితో పాటు సంబంధిత నిర్ణీత ధృవపత్రములు అనగా (1) వైద్య ధ్రువీకరణ పత్రము: (2) విద్యార్హత ధృవీకరణ పత్రాలు:(3) ఎంప్లాయిమెంట్ కార్డు: (4) 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు బోనఫైడ్ (స్టడీ) ధృవపత్రాలు: (5) స్థిర నివాస ధృవీకరణ పత్రము మరియు (6) పాసుపోర్టు సైజు ఫోటో మొదలగు వాటిని తేది. 09.04.2021 సాయంత్రం 5 గం. లోపు అప్లోడ్ చేయవలెను.
4. ప్రభుత్వ ఉత్తర్వులు G.O.Ms.No.52 LET Department, తేదీ: 19.04.2012 ప్రకారము ఉద్యోగ ప్రకటన తేదీనాటికి అభ్యర్థులు తమ పేరును జిల్లా ఉపాధి కార్యాలయము నందు నమోదు చేసుకొని ఉండవలెను. నమోదు చేసుకోని వారు దరఖాస్తు చేసిన ఎడల వారికి ఎంప్లాయిమెంట్ సేనియారిటీ మార్కులు కేటాయించబడవు.
5. ఒకే అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేయదలసిన ప్రతి పోస్టునకు విడి విడిగా దరఖాస్తు చేసుకొనవలెను.
6. నిర్ణీత గడువు తదుపరి దరఖాస్తులు ఎటువంటి పరిస్థితులలోనూ అంగీకరించబడవు.
7. నోటిఫికేషన్ నందు ఆయా పోస్టులకు తెలియజేసిన విద్యార్హతలు అన్ని నోటిఫికేషన్ ఇచ్చే తేది నాటికి ఉత్తీర్ణులై ఉండవలెను. మరియు గ్రూప్-4 (డి.యస్.సి) నందు చూపబడిన పోస్టునకు సంబంధించి డిగ్రీ నందు పొందిన మార్కుల జాబితాను జతపర్చవలెను.
8. గ్రూప్-4 (డి.యస్.సి) 1 మరియు 2లో చూపిన పోస్ట్ లకు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఇందులో మెరిట్ లిస్టులోని పై స్థానాలలో ఉన్న అభ్యర్థులకు NIC ద్వారా కంప్యూటర్ టెస్ట్ నిర్వహించబడును. వారు కంప్యూటర్ టెస్ట్ పాస్ కాని ఎడల మెరిట్ లిస్టులోని తరువాత అభ్యర్థికి అవకాశం యివ్వబడుతుంది.
9. అర్హత లేని మరియు అసంపూర్తి దరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు పంపబడవు.

10. ఏ కారణం చేతనైన ప్రకటించిన అభ్యర్ధి తిరస్కరణకు గురైతే మెరిట్ లిస్టులోని తర్వాత అభ్యర్థిని పరిగణలోనికి తీసుకొనబడుతుంది.
11. Go. Ms. No. 104 ప్రకారం దరఖాస్తు దారులైన అంధులు (దృష్టి లోపం) మరియు బధిరులు ప్రత్యేక పాఠశాలలో చదువుకున్న అభ్యర్థులు (వినికిడి లోపం) వారి తల్లి దండ్రుల నివాస ధ్రువీకరణ పత్రము (ఆయా మండల తహాశీల్దార్ చే జారీచేయబడిన ధ్రువీకరణ పత్రము) ఖచ్చితంగా జతచేసుకొనవలెను.
12. సందర్భాన్ని బట్టి ఈ ప్రకటనలోని ఉద్యోగాల సంఖ్య తగ్గవచ్చు లేదా పెరగవచ్చు మరియు ప్రకటనను రద్దుపరచే అధికారం కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారికి కలదు.
13. Go. Ms. No. 2, ప్రకారం శారీరక విభిన్న ప్రతిభావంతులకు కేటయించబడిన రోస్టర్ పాయింట్ 56 లో సెరిబ్రల్ పాలసీ, లెప్రేస్సి క్యూర్డు, మరగుజ్జు, యాసిడ్ బాధితుడు, ముస్క్యులర్ డిస్ట్రోఫీ వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చును. వీరి అందరికి సదరం వైద్య ధ్రువీకరణ పత్రము జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీచేయబడియుండవలెను. కనీస వైకల్యం 40% కలిగిన వారిని శారీరక విభిన్న ప్రతిభావంతుల క్రింద పరిగణలోనికి తీసుకొనబడును.
14. ఈ బ్యాక్ లాగ్ ఉద్యోగాల కొరకు ప్రకటన సూచనలు, దరఖాస్తు నమూనా మరియు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొను ప్రక్రియ https://eg.ap.gov.in/dwguntur వెబ్ సైట్లో చూడగలరు.

కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్
గుంటూరు